చిన్నారి వైద్యానికి రూ.15 వేల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

చిన్నతనంలోనే క్షయ వ్యాధికి గురైన మూడేళ్ల చిన్నారికి మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.15 వేల సాయం అందించారు. పట్టణంలోని 21 వ వార్డు రత్నంపేటలో నివాసముంటున్న ఒటుకూరి భార్గవకు మూడు సంవత్సరాల వయసు లోనే టిబి సోకింది. తల్లి ఒటుకూరి వీర ప్రసన్న ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. వీరి ఆర్థిక, చిన్నారి అనారోగ్య స్థితిని కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి రూ.15 వేలు చెక్కును అందించారు. మంత్రి వెంట జనసేన ఇన్చార్జ్ పొలిట్‌బ్యూరో చంద్రశేఖర్, టిడిపి పట్టణ అధ్యక్షులు శివ, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

చెక్కు అందించిన మంత్రి సుభాష్

ముంపు వేళ ముప్పు

- వరద ప్రమాణాలు లేని కాజ్ వేలు
- ఆందోళనలో లంక గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి - మామిడికుదురు

గోదావరిలో ఓ మాదిరి వరద వస్తే చాలు రహదారులు మునిగిపోతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. పి.గన్నవరం నియోజకవర్గంలోని లంక గ్రామాలు ముంపు బారిన పడకపోయినా అక్కడికి చేరుకునే ప్రధాన ఆర్అండ్‌బి రహదారులు మాత్రం జలదిగ్బంధంలో చిక్కు కుండటంతో రాకపోకలు సంభవించిన పోతున్నాయి. వరదల సమయంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వరద నీటి ప్రామాణికాలను పరిగణలోకి తీసుకోకుండా, కాజ్‌వేలు నిర్మించడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి. కొన్ని లంక గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు పల్లంగా ఉండటంతో అవి తరచూ ముంపునకు గురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గోదావరికి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 11.75 అడుగులకు వరద నీరు చేరుకున్నప్పుడు పది లక్షల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి వదిలిపెట్టి మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేస్తారు. 13.75 అడుగులకు చేరితే 13 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. 17.75 అడుగులకు చేరినప్పుడు 17 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలిపెట్టి మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయకుండానే రహదారులు ముంపులోకి జారుకుంటున్నాయి ఇక రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే మొత్తం కాజ్ వేలు ముంపు బారిన పడుతున్నాయి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకొని రవాణా వ్యవస్థ స్తంభించిపోతుంది.

అప్పనపల్లి పాటు రేవులలో జలదిగ్బంధంలో ఉన్న ప్రధానరహదారిపై లంక గ్రామాల ప్రజలఅవస్థ (ఫైల్)

ప్రధాన కాజ్ వేలు ఇవి...

మామిడికుదురు మండలంలో అప్పనపల్లి వద్ద పాటు రేవులో ప్రధాన ఆర్అండ్‌బి రహదారిలో ఉన్న కాజ్ వే నిధులు మంజూరైనా ఆచరణకు నోచుకోలేదు. ఇక్కడ కాజ్ వే ఎత్తుగా నిర్మించాలని గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరయ్యాయి. ఈ కాజ్ వే వరదల సమయంలో మునిగిపోతుండటం తో పెదపట్నంలంక, అప్పనపల్లి, బి.దొడ్డవరం గ్రామాల ప్రజలు పడవలు, ట్రాక్టర్లను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తుంటారు. ఇలా రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదవశాత్తు గల్లంతయి చనిపోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. పాశర్లపూడి శ్రీ రామ్ పేట నుంచి గోదసిద్దేశ్వర రహదారి మునిగిపోతుంది. అలాగే పెదపట్నం ప్రధాన ఆర్అండ్‌బి రహదారి వరద నీట మునుగుతుంది 2027పుష్కరాల నాటికి అప్పనపల్లి బాల బాలాజీ ఆలయానికి వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారిలో కాజ్ వేను ఎత్తు చేయాలని లంక గ్రామాల ప్రజలు విన్నవిస్తున్నారు. పి గన్నవరం మండలం చాకలి పాలెం సమీపంలోని కాజ్ వే మునిగిపోయి అవతల ఉన్న పశ్చిమగోదావరి జిల్లా కనకాయ లంక గ్రామ ప్రజలు అవస్థలు పడుతుంటారు. కె.ఏనుగు పల్లి ప్రధాన రహదారి కూడా మునిగిపోతుంది. ఇక్కడ కాజ్‌వేలు నిర్మించాల్సిన అవసరం ఉంది. శివాయలంక, పెదకందాలపాలెం గ్రామాల ప్రజలు రాకపోకలకు చేసేందుకు నిర్మించిన రోడ్డు మునిగిపోతుంది. ఇక్కడ ప్రజలు సుమారు కిలోమీటర్ మేర వరద నీటిలో పడవలు, కాలినడకన రాకపోకలు సాగించాల్సి ఉంది. జి పెదపూడి ఏటుగట్టు దిగువన కాజ్ వేలు వరదలకు మునిగిపోతుంటాయి ఈ కారణంగా బూరుగులంక, పెదపూడి లంక, అరిగెల వారి పేట, ఊడుమూడి లంక గ్రామాల ప్రజలకు ప్రతీ ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టిన సకాలంలో పూర్తి కాలేదు. అయినవిల్లి మండలం వెదురుబిడెం వద్ద కాజువే పల్లంగా ఉంది. దీనిని రెండు దశాబ్దాల క్రితం నిర్మించారు. ఇది సాధారణ వరదకే మునిగిపోతుంది దీనికి అవతల ఉన్న అద్దంకి వారి లంక వీరవల్లి పాలెం, అయినవిల్లిలంక గ్రామాల ప్రజలు బయట ప్రాంతాలకు రాకపోకలు సాగించడానికి సమస్యలు ఎదుర్కొంటున్నారు. శిథిల కాజ్‌వేల స్థానంలో కొత్తవి నిర్మించడం, పల్లంగా ఉన్న వద్ద ఎత్తు చేయడం అలాగే రెండు ప్రమాద హెచ్చరికను ప్రామాణికంగా తీసుకుంటే పలు లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది. ప్రభుత్వం ఆర్అండ్‌బి పంచాయతీరాజ్ శాఖల పరిధిలో ఇవి ఉంటాయి. కాబట్టి ఆయా శాఖల అధికారులు జలవనరుల శాఖ అధికారులతో సమావేశమై చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

జలదిగ్బంధంలో రహదారులు. సంభించిన రవాణా వ్యవస్థ (ఫైల్)

ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాను

పి.గన్నవరం నియోజకవర్గంలో నదీ తీర గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. సాధారణ వరదలకే కొన్ని కాజ్ వేలు, రహదారులు మునిగిపోతున్నాయి. ఈ పరిస్థితి నుంచి లంక గ్రామాల ప్రజల ఇబ్బందులు అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లి కాజ్ వేలు నిర్మించాల్సిన అవసరంపై ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాను

- గిడ్డి సత్యనారాయణ, ఎంఎల్ఎ పి.గన్నవరం

బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం

ప్రభుత్వ దాతలు ప్రజలు భాగస్వామ్యంతో పి-4 స్కీం ద్వారా జీరో పేదరికం సాధించడానికి గ్రామస్థాయి నుంచి మార్గదర్శకులను ఎంపిక చేస్తూ బంగారు కుటుంబాలకు దత్తత నివ్వాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం అమరావతి నుంచి 26 జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జీరో పేదరికం పి4 పథకం అమలు తదితర అంశాలపై జిల్లాల వారీగా సమీక్షిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 64 వేల మంది బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఆ తరువాత అర్హులైన బంగారు కుటుంబాలకు ఆగస్టు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల మంది బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు దత్తత నివ్వాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. కార్యక్రమం లో డిఎంహెచ్ఓ ఎం.దుర్గా రావు దొర, జిల్లా ప్రణాళిక గణాంక అధికారి మురళీ కృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి.జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లిలో నిలిచిన పడవ ప్రయాణాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగడంతో పంటూ ప్రయాణాలు నిలిపివేయాలని ఆర్‌డిఒ డి.అఖిల ఆదేశాలు జారీ చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద నీరు ప్రవాహం పెరిగింది. కోటిపల్లి గోదావరిరేవులో వరద ఉధతిని ఆర్‌డిఒ గురువారం పరిశీలించారు. ఈ మేరకు ఆమె గోదావరి దిగువన పల్లప్రాంతాల్లో వరద నీటి ప్రవాహం పెరిగి పల్లప్రాంతాలు జలమయం అవకాశం ఉందని అధికారుల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సూచనలు సలహాలు అందించాలన్న రు. గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగిన దృష్ట్యా పడవ ప్రయాణాలు పంటూ ప్రయాణాలు నిలిపివేయాలని కె.గంగవరం మండల అభివద్ధి అధికారికి, తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు ఆమె వెంట మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోటిపల్లి రేవులో గోదావరి ఉధృతి పరిశీలిస్తున్న ఆర్డీవో

విపత్తులను ఎదుర్కొనేందుకు కార్యాచరణ

ప్రజాశక్తి - అల్లవరం

గోదావరి వరదలు, ప్రకృతి విపత్తుల సమర్థవం తంగా ఎదుర్కొ నేందుకు మండల స్థాయి యంత్రాంగం సమాయత్తం కావాలని ఆర్‌డిఒ కె.మాధవి ఆదేశిం చారు. గురువారం స్థానిక మండల పరిషత్ అభివద్ధి అధికారి వారి కార్యాలయం లో మండల అధికారులతో సమావేశం నిర్వహించి ఆర్‌డిఒ మాట్లాడుతూ గోదావరి వరదలు, తుపాన్లు తుఫాన్లు వంటి ఎదుర్కొనేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళి కలతో ఒకటే, రెండు, మూడు ప్రమాద హెచ్చరికలకు అను గుణంగా ముంపు బారిన పడే గ్రామాలలో సహాయక చర్యలకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్, సిపిడబ్ల్యూ స్కీముల వద్ద తాగునీటి సరఫరాకై విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నా యంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ ఉండే విధంగా మెలకువలు పాటించాలని పునరావాస కేంద్రాలలో వసతులను కల్పించాలని, సహాయక చర్యలకు పడవలు గజ ఈతగాళ్లు లైఫ్ జాకెట్లతో సహా సిద్ధపరుచుకోవాలన్నారు. నిత్యావసరాలు మూడు నెలల పాటు నిల్వ చేసు కోవాలని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలతో రాష్ట్ర విపత్తుల స్పందన దళం సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. ఇప్పటికే గోదావరికి వరదలు వస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమ ంలో ఎంపిడిఒ లక్ష్మణరావు, తహశీల్దార్ నరసింహ రావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పాడిరైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఎంఎల్ఎ బండారు సత్యానందరావు
- పాడి రైతులకు , స్టీల్ క్యాన్లు, పశువుల విటమిన్ల పంపిణీ

ప్రజాశక్తి - కొత్తపేట

పాడిరైతులకు ప్రభుత్వం తరపున అన్ని విధాల ప్రోత్సహం ఉంటుందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. అవిడి గ్రామ పసుపు వైద్య అధికారి ముద్రగడ వీర రాఘవులు ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. కత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన, ఒక్క సంవత్సరంలోపు వయస్సు కలిగిన 30 ఆడ దూడలను ఎంపిక చేసి ఈ కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బండారు పసుపు, కుంకుమతో దూడలకు అలంకరించి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.దూడలకు విటమిన్ ఇంజెక్షన్లు, రైతులకు ప్రోత్సాహకంగా స్టీల్ కెన్లు, మినరల్ మిక్సర్ మరియు ఇటుకా టానిక్‌లు పంపిణీ చేశారు. డాక్టర్ కతిమ గర్భధారణ పై ప్రభుత్వ సబ్సిడీ వివరాలు తెలియజేశారు. లింగ నిర్ధారణ సేవలు అందుబాటులో ఉన్నాయని, లీగ్ దూడ సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఎ బండారు మాట్లాడుతూ ప్రతి రైతు పశువులను పెంచుకోవాలని, రైతులు దూడలను సంరక్షించి వాటిని పెంచి చూడి పశువులుగా తయారు చేసుకోవాలన్నారు. గుజరాత్, హర్యానా రాష్ట్రాల మాదిరిగా కొత్తపేట చూడి పశువులు విక్రయ కేంద్రంగా ఎదగాలని రైతులు ఆదిశగా ఆదాయం పెంచుకోవాలన్నారు. రైతులు ఈ సేవలను వినియోగించుకుని పాడి పరిశ్రమలో ఆర్థికంగా ఎదగాలని అభిలాషించారు కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి వెంకట రామ సుబ్రమణ్యం ఎంపిటిసి సభ్యుడు సూరిబాబు, ఉపసర్పంచ్ సౌమ్యా దిలీప్, గ్రామ స్థాయి టీడీపీ నాయకులు, సూరవరపు రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీను రెడ్డి తాతాజీ, మండల అభివద్ధి అధికారి నరేష్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, డాక్టర్ విశ్వ కళ్యాణి (జిల్లా పశుగణాభివద్ధి సంస్థ), డాక్టర్ శరత్ కుమార్ గారు (వీరవల్లి), డాక్టర్ రేవంత్ , డాక్టర్ యామిని (అయినవిల్లి మండలం), వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ రామరావు, జూనియర్ వెటర్నరీ అధికారి రుక్మంగద, సచివాలయ సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాడి రైతులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు

అమలాపురం ఎంఎల్ఎ ఆనందరావు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలోనూ విద్యుత్ సమస్య అనేది లేకుండా చర్యలు చేపడుతున్నామని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గొల్లవిల్లిలో గురువారం ఎంఎల్ఎ ఆనందరావు మండలంలోని ఆయా గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు నాయకులతో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన 56 విద్యుత్ సమస్యలపై నాయకులు ఎంఎల్ఎ ఆనందరావు కు విద్యుత్ శాఖ అధికారులకు ఆర్జీలను అందజేశారు. విద్యుత్ సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎంఎల్ఎ ఆనందరావు తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఆయా గ్రామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు రూ.86 లక్షలతో పనులు జరుగుతున్నట్టు ఎంఎల్ఎ ఆనందరావు తెలిపారు. విద్యుత్ సమస్యలు గ్రామాల్లో ఎక్కడా తలెత్తకుండా విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఎంఎల్ఎ ఆనందరావు ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, ప్రధాన కార్యదర్శి పండు వెంకటేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్య వైశ్య,అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు కంకటాల రామం, లంకే భీమరాజు, ఎలక్ట్రికల్ ఇఇ,కె.రాంబాబు, డిప్యూటీ ఇఇ ఎ.అన్నవరం, ఎఇ, టి.శ్రీహరి, కూటమి నాయకులు ఆకుల సూర్యనారాయణ మూర్తి,చిక్కం సూర్య మోహన్, ఆకుల బుజ్జి, చిక్కం భీముడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో టిడిపి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, కూటమిశ్రేణులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన సాగిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని వల్లూరు, నిడసనమెట్ట, నేలటూరు, వడ్లమూరు, అచ్యుతాపురం, కాలేరు, నల్లూరు, వెదురుమూడి, గ్రామాల్లో ఎంఎల్ఎ వేగుళ్ళ పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులతో ఆయన ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ముత్యాల శ్రీధర్, వల్లూరి వీరబాబు, బలవ రెడ్డి సత్తిబాబు, దాసి మీనా కుమారి ఈశ్వరరావు, నందికోళ్ళ కాశీ విశ్వనాదం, రుద్రాక్షల రామలింగేశ్వరరావు, చంద్రు రామకృష్ణ చౌదరి, గాదంశెట్టి వీరన్న, తదితరులు, పాల్గొన్నారు. **కొత్తపేట:** ము ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం కంద్రిగ గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండారు ప్రజల వద్దకు వెళ్లి ఏడాది కాలంలో తాము చేసిన అభివద్ధిని, పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, గుబ్బల నరేష్, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి తాతాజీ, గుబ్బల మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో కరపత్రాలు అందిస్తున్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల

నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు మండలాల్లోని గ్రామాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతులు తదితర కారణాలతో సరఫరాలో శుక్రవారం అంతరాయం కలుగుతుందని ఆశాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాట్రేనికోన: నేడు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇం/తీనీర్ కె రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు చెయ్యరు, కాట్రేనికోన సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. చెట్ల కొమ్మలు, కొబ్బరి ఆకులు తొలగింపు, విద్యుత్తు లైన్లో మరమత్తులు వంటి పనులు చేపతారన్నారు. **రామచంద్రపురం**: శుక్రవారం ఉదయం 9 నుంఎతీ మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని రామచంద్రపురం ఎగ్జిక్యుటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల నిమిత్తం 33/11 సబ్ స్టేషన చోడవరం రూరల్ ఫీడర్, మీద చోడవరం నరసారపు పేట ఓదురు యనమదల అంబికా అగ్రహారం ఏరియాలో అంతరాయం కలుగునని తెలిపారు. **కపిలేశ్వరపురం:** అంగర 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కె.వి అంగర, వల్లూరు, కు సంబంధించి కొత్త బ్రేకర్స్ ఏర్పాటు చేయడం పట్ల పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గురువారం కె రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని కపిలేశ్వరపురం, అంగర, పడమర ఖండ్రిక, వెదురుమూడి, టేకి, మాచరమట్లలు, శ్రీరామపురం, వల్లూరు, నల్లూరు, గ్రామాల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు.

నిలిచిన గ్యాస్ లీకేజీ

ప్రజాశక్తి - అమలాపురం

మామిడికుదురు మండలం పాశర్లపూడి లంక ఒఎన్‌జిసి క్షేత్రంలో జరిగిన గ్యాస్ లీకేజీని ఒఎన్‌జిసి సాంకేతిక బృందం అరికట్టిందని అమలాపురం ఆర్‌డిఒ కె.మాధవి అన్నారు. గురువారం అమలాపురం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 9న రాత్రి 7:45 గంటలకు రిగ్ నుండి మడ్ తో కూడిన శబ్దం, గ్యాస్ లీకేజ్ అంశాలపై వివ రించారు. పాశర్లపూడి లంక ఒఎన్‌జిసి క్షేత్రంలో వెల్ పిఎస్‌సివి, రిగ్గు నెంబర్ ఈ 2000-3 లో డ్రిల్లింగ్ చేస్తుండగా అత్యధిక పీడనంతో ఒకేసారి పెద్ద శబ్దంతో బురదతో కూడిన గ్యాస్ ఎగిసిపడిందన్నారు.. ఈ పరిస్థితిని ఒఎన్‌జిసి సాంకేతిక బృందం చాకచక్యంగా బోరుబావి నుంచి లీకేజీని అరికట్టారన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని గ్రామస్తులు భయాందోళన కు గురికావలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఒఎన్‌జిసి జిజిఎం రఘుమీనన్ నేతృత్వం లోని బందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ కె.మాధవి

సాగులో సేంద్రియ పద్ధతులను పాటించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సాగులో సేంద్రియ పద్ధతులను వినియోగించి ప్రకతి వ్యవసాయానికి నాంది పలకాలని ఉద్యాన శాఖ సిబ్బంది పిలుపునిచ్చారు. కొత్తలంక గ్రామంలో గురువారం బొంతు శ్రీనివాసరావు కు చెందిన పొలంలో యూనిట్ ఇన్‌ఛార్జ్ కాశి అభిమన్యుడు ఆధ్వర్యంలో ఎపిసిఎన్ఎఫ్ సూచన మేరకు బెండ, బీర, ఆనప తదితర విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా ఎంటిఎ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రకృతి సేద్యంతో జీవ వైవిధ్యం సాధించవచ్చిన న్నారు. ఈ కార్యక్రమంలో ఎల్2 కాశి అభిమన్యుడు, ఐసిఆర్‌పిఎస్ నక్కా కృష్ణవేణి, బొంతు అమ్మాజీ, పొనుగుమట్ల అశ్విని దుర్గ, శీలం పద్మ తదితరులు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో ఎగసిపడిన గ్యాస్

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి ఒఎన్‌జిసి వెల్ నెంబర్ 21లో రీ డ్రిల్ చేస్తుండగా గురువారం ఒక్కసారిగా 20 మీటర్ల ఎత్తు వరకు గ్యాస్ ఎగసిపడటం తోభయంతో ఒఎన్‌జిసి సిబ్బంది, చుట్టు పక్కల నివాస ప్రాంత వాసులు భయాందోళనలు చెందుతూ పరుగులు తీశారు ఒ ఎన్ జి సి సిబ్బంది గ్యాస్ ను చాకచక్యంగా కంట్రోల్ చేయడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు ఫైర్ ఇంజి న్‌లో డ్రిల్లింగ్ బావి చుట్టు గ్యాస్ నిర్వీర్యం చేసి అదుపు చేశారు.

సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుల ధర్నా

పాశర్లపూడి -పాశర్లపూడి లంక గ్రామాల సరిహద్దులో ఒఎన్‌జిసి థ్రిల్లింగ్ బావి వద్ద జరిగిన గ్యాస్ క్లిక్ సంఘటన నేపథ్యంలో సమస్యను పరిష్కరించి రక్షణ కల్పించాలంటూ డ్రిల్లింగ్ బావి వద్ద గురువారం స్థానికులు ధర్నా నిర్వహించారు. ఎక్కడో కూర్చుని పరిస్థితి అదుపులో ఉందని అధికారులు చెప్పడం ఏమిటని నిరసన తెలిపారు డ్రిల్లింగ్ జరుగుతున్న ప్రాంతానికి వచ్చి పరిశీలించి ప్రజలకు తగిన వివరణ ఇవ్వాలన్నారు తగిన చర్యలు చేపట్టి భరోసా కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, పొన్నమండ రామస్వామి, బిరుదు గంటి నరసింహమూర్తి, మోకా దుర్గారావు, ఆడబాల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

పాశర్లపూడిలో ఒఎన్‌జిసిబావి వద్ద గ్రామస్తుల ధర్నా

కార్టూ'నిజం'



రహదారి నిర్మించాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మాకు రోడ్డు నిర్మాణం చేయాలని వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్ గ్రామస్తులు డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక యువ నాయకుడు పరమట భీమా మహేష్ ఆధ్వర్యంలో గురువారం ట్రాక్టర్లను అడ్డుకున్నారు. అనేక సంవత్సరాలుగా శ్మశాన వాటిక రోడ్డు కోసం అనేక పోరాటాలు చేసి రోడ్డు సాధించుకున్నామని, ప్రస్తుతం కొత్తగా అంగన్‌వాడీ భవనం నూతన నిర్మాణం జరుగుతుందని అదే రోడ్డుగా జై భీమ్ నగర్ అంబేద్కర్ నగర్, మంగం వారిపేట పలు ఏరియాల నుంచి అంగన్‌వాడీ భవనానికి పిల్లలు ఇదే రోడ్డు మార్గంలో రావాలని ప్రస్తుతం మా రోడ్డు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అదేవిధంగా వేసవిలో అనుమతి లేని మట్టి తవ్వకాలు జోరుగా సాగాయని, వారి వ్యాపారం కోసం రోడ్డును మొత్తం అధ్వానంగా చేసి ఈ రోజు పట్టించుకునే నాథుడు లేకపోయాడని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్‌కి వెళ్లాలంటే ఇదే దారిగా పిల్లలందరూ వెళ్తారని చుట్టూ తిరిగి రావాలంటే కనీసం నాలుగు కి.మీ సమయం పడుతుందని ప్రజానాయకులు ఎక్కడా అంటూ అధికారులను ప్రశ్నించారు. టిడిపి చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎప్పుడు అంబేద్కర్ నగర్ కు వస్తుందో అని ఎదురు చూస్తున్నామన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు మార్గం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టి బత్తుల రాణి దుర్గా, సఖిలే మేరీ, సఖిలే నాగమణి, భీమల నాగవేణి, పరమట వెంకటలక్ష్మి, మేరీ, ఉల్లింగి ధనలక్ష్మి, పరమట సత్యవతి,పరమట లక్ష్మణ్, మధు బాబు, మురళి, సఖిలే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వన్నెచింతలపూడిలో రోడ్డు నిర్మించాలని ట్రాక్టర్లను అడ్డుకున్న మహిళలు

నేరాలు ఘోరాలు

మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మద్యం తరలిస్తున్న ఇద్దరిని గురువారం అరెస్ట్ చేశామని ద్రాక్షారామం ఎస్ఐ ఎం.లక్ష్మణ్ తెలిపారు. వివరాలు ఇవి.. ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తరలిస్తున్న రొంగల చంద్రమౌళిని అన్నాయిపేట వద్ద పట్టుకొని రూ.2,736 విలువైన 12 సీసాలు పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. అదేవిధంగా కర్రి సుమంత్రెడ్డిని యానాం కూడలి లో పట్టుకొని రూ.2,700 విలువైన 12 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

పంగిడిలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడిన చాగల్లుకు చెందిన శ్రీరంగం కృష్ణారావు (59) పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో బుధవారం మృతి చెందాడు. సైకిల్‌పై ఇందిరమ్మ కాలనీ నుంచి చాగల్లుకు వస్తుండగా పంగిడి సమీపంలో వెనుకనుంచి బైకు వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో కృష్ణారావు రోడ్డుపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతన్ని అంబులెన్స్‌లో రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు మృతుని కుమారుడు శ్రీరంగం లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్ఐ వి.శ్రీనివాసరావు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ ముఠా అరెస్టు

ప్రజాశక్తి - దేవరపల్లి

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ కేసులో నిందితులను అరెస్టు చేశామని డిఎస్‌పి దేవకుమార్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కొంతకాలంగా మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకు పోతున్నారని తెలిపారు. వీటిపై వచ్చిన ఫిర్యాదులపై దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం సాయంత్రం దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న నలుగురుతో ఉన్న ఒక ముఠాను ఎస్ఐ వి.సుబ్రహ్మణ్యం, ఇతర సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారించారన్నారు. ఈ ముఠా సభ్యులపై వివిధ పోలీస్‌స్టేసన్లలో కేసులున్నాయన్నారు. పలు నేరాల్లో అరెస్టు అయి ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నట్లుగా గుర్తించామన్నారు. ఇప్పటి వరకూ ఈ ముఠా ఏలూరు, పశ్చిమగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో 115 ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలించిందని తెలిపారు. పగలు ద్విచక్రవాహనాల్లో రెక్కీ నిర్వహించి, రాత్రి సమయాల్లో సెల్ఫ్ డ్రైవింగ్ కోసం కారు అద్దెకు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులో రాగి వైర్లను దొంగతనం చేస్తున్నారని తెలిపారు. వారి నుంచి రూ.10 లక్షల విలువ చేసే 65 కేజీల రాగి దిమ్మలను, 116 కేజీల వైర్లు, వీటి రవాణా ఉపయోగించిన రెండు కార్లు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిఐ నాగేశ్వరనాయక్, క్రైం సిఐ శ్రీధర్‌కుమార్, ఎపిఇపిడిసిఎల్ ఎఇ నారాయణఅప్పారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణ పరిధిలోని చెందుర్తి జాతీయ రహదారి జంక్షన్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బుధవారం రాత్రి కలకత్తా నుంచి చెన్నయ్ వెళ్తున్న బియ్యం లోడు లారీ డ్రైవర్ రోడ్డుపక్క లారీని ఆపాడు. లారీ కింద మరమ్మతులు చేసికుని బయటకు వస్తుండగా విశాఖ నుంచి రాజమండ్రి వెళ్తున్న బొగ్గు లోడు లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తైమూర్ రెహ్మాన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని చినకొండేపూడికి చెందిన యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కాన్పూర్ జిల్లా తేసిల్ సికింద్రా, జలాల్‌పూర్‌కి చెందిన అంకిత కటియాద్(34) సీతానగరం నుంచి గోకవరం మధ్య ఎయిర్ టెల్ ఫైబర్ కేబుల్ లైన్లు వేయడానికి ఉపాధి నిమిత్తం వచ్చారు. చినకొండేపూడిలో ఒక మెడికల్ దుకాణంపై రూం అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. గురువారం సహుద్యోగి ఫోన్ చేయగా, ఫోన్ తీయకపోవడంతో రూంకి వెళ్ళగా అక్కడ అంకిత్ కటియావ్ అనుమానాస్పద రీతిలో మృతి చెంది ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీతానగరం పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెం గ్రామానికి చెందిన కొయ్యే పోతురాజు(32) కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పోతురాజు సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 5వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి అతను రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతికారు. ఎక్కడా అతని ఆచూకి తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎఎస్ఐ వై.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - పెరవలి

పెరవలి శివారున నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. దీంతో జూదరులు పోలీసులను చూసి పొలాల్లోకి పారిపోయారు. అయితే వీరిని డ్రోన్ సాయంతో కనిపెట్టి పొలాల్లో దాక్కున్న జూదరులను ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు అరెస్టు చేశారు. ఈ దాడిలో 10 మంది జూదరులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.5,520 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తాత్కాలిక రహదారికి గండి

- ప్రజలకు తప్పని అవస్థలు
- నత్త నడకన వారధి నిర్మాణ పనులు
- నాలుగు మాసాలు నాటు పడవలని ఆశ్రయించాల్సిందే

ప్రజాశక్తి - పి.గన్నవరం

పి.గన్నవరం మండలం గంటి పెదపూడి సమీపంలో తాత్కాలికంగా గోదావరి పాయపై ఏర్పాటు చేసుకున్న గట్టు వరద నీరు పెరగడంతో గురువారం కొట్టుకుపోయింది. నదిపై వేసిన దారిబాట వరదనీట కొట్టుకుపోవడంతో ఐదు లంక గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించి పోయి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. జులై నుంచి అక్టోబర్ వరకు రాకపోకలు సాగించాలంటే నాటు పడవలను ఆశ్రయించాల్సిందే. ఇలా రాకపోకలు సాగిస్తున్న సమయంలో పడవలు బోల్తా సంఘటనలు చోటు చేసుకుంటూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గత ఏడాది లంక గ్రామాల ప్రజలకు త్రాగునీటి ప్యాకెట్లు సరఫరా చేస్తున్న పడవ బోల్తా కొట్టి ఒకరు మరణించిన సంఘటన విధితమే..

ఉడిముడిలంకలో కొట్టుకుపోయిన రహదారిని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

వారధి నిర్మాణం పూర్తి అయ్యేది ఎప్పటికో ?

పి గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ స్వగ్రామం ఉడిమూడిలంక ఏటి గట్టు దిగువన ఉడుముడి లంక, బూరుగులంక, గంటి పెదపూడి లంక,అరిగెలవారి పేట గ్రామాల వాసులు ప్రతి ఏటా వరదల సమయంలో రహదారి కొట్టుకుపోవడం, రవాణా వ్యవస్థ స్తంభించిపోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వారధి నిర్మించాలని దశాబ్దాల నుంచి ఐదు లంక గ్రామాల ప్రజలు మొరపెట్టుకుంటూనే ఉన్నారు .గత వైసిపి ప్రభుత్వం హయాంలో వారధి నిర్మాణమునకు నిధులు మంజూరై పనులు ప్రారంభించారు. గత ఏడాది వేసవి నాటికి పనులు పూర్తి కావల సి ఉండగా ప్రభుత్వం మారడంతో పనులు నత్తనడకగా నడు స్తున్నాయి. లంక గ్రామాల ప్రజలు అవస్థలు గుర్తించి ప్రభుత్వం వారిది నిర్మాణం సకాలంలో పూర్తి చేసేలా ఎంఎల్ఎ దృష్టి సారించాలని లంక గ్రామాల ప్రజలు విన్నవిస్తున్నారు.

నాటు పడవలపై రాకపోకలు

జూలై నుంచి అక్టోబర్ వరకు వరదల కాలం కావడంతో ధవలేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ కాకుండానే పాటు రేవు వరద నీట మునిగిపోయి ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నాటు పడవలపై రాకపోకలు సాగించే సమయంలో ఎక్కువ మంది పడవలలో ఎక్కుతుండడంతో ప్రమాదాలు జరిగే ముప్పు పొంచి ఉంది. రెవెన్యూ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి మెరుగైన రవాణా ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చు.

రహదారి పరిశీలించిన ఆర్‌డిఒ

పి.గన్నవరం మండల పరిధిలో ఐదు లంక గ్రామాల రాకపోకలు సాగించి వరదనీటి ప్రవాహ వేగానికి కొట్టుకుపోయిన తాత్కాలిక గట్టు మార్గాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తపేట ఆర్‌డిఒ శ్రీకర్, డిఆర్‌డిఎ పీడీ, ప్రత్యేకాధికారి సాయినాథ్ గురువారం ప్రజలను నేరుగా కలిసి వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. వరదకు కొట్టుకుపోయిన తాత్కాలిక రహదారికి ఇరువైపులా పోలీసు, రెవెన్యూ గస్తీ ఉండాలని ఆదేశించారు. పరిమితికి మించి పడవలపై ప్రయాణం చేయరాదన్నారు. పడవలపై రాకపోగల సాగించేవారు లైఫ్ జాకెట్లు ధరించాలని సూచించారు. తాగునీరు వైద్యం మరియు విద్యుత్ సదుపాయాలపై సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వారి వెంట ఎమ్ ఆర్ఓ పి.శ్రీ పల్లవి, ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది, పోలీసు,అగ్నిమాపక సిబ్బంది, ఉన్నారు.

గంటి పెదపూడి సమీపంలో గోదావరిలో కొట్టుకుపోయిన తాత్కాలికమైన గట్టు

పాఠశాలల్లో ఉత్సాహంగా మెగా పిటిఎం

పేరూరులో అక్షర పాఠశాలలో పిటిఎంలో పాల్గొన్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పిటిఎం) 2.0 ను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమలాపురం: మామిడి కుదురు మండలంలో జూనియర్ కళాశాల, గోకరాజు గణాధిపతి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల, పేరూరు అక్షర ఇంటర్నేషన ల్ పాఠశాలలో మెగా పిటీఎం కార్యక్రమాలు నిర్వహణ తీరును కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పరిశీ లించారు. ఈ కార్య క్రమంలో ఆయా ప్రభుత్వ ప్రయివేటు జూనియర్ కళాశాలల, ప్రిన్సిపాల్ లు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు. **మామిడికుదురు :** విద్యా ర్థుల ఉజ్వల భవిష్యత్తుకు అందరూ సమన్వయంతో పాటుపడాలని కలెక్టర్ మహేష్ కుమార్ సూచించారు విద్యాభివద్ధిలో తల్లితండ్రులు కీలక భాగ స్వామి కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అన్నారు మామిడికుదురు హై స్కూల్, జూనియర్ కళాశాలలో నిర్వహించిన పిటిఎం కార్యక్రమాల నిర్వహణ తీరును కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పరిశీలించారు. కార్య క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, తహశీల్దార్లు, ౦డల విద్యాశాఖ అధికారులు తదిత రులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థులకు మంచి భవిష్యత్ అందిచాలని సూచించారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, ఇంటర్ ప్రిన్సిపల్ సి.హెచ్.రాజేష్ ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను ఆత్మీయంగా సత్కరించారు. పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి. రావుని తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీని నిర్వహించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ కె. సాయిరాం చౌదరి,ఎ. రమాదేవి, ఆర్. ఉమాదేవి, హెచ్. ఎం. చిట్టిబాబు, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు. **అయినవిల్లి:** ముక్తేశ్వరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు అధ్యక్షత నిర్వహించారు ప్రత్యేక అతిథిగా మండల తహశీల్దార్ విద్యాపతి పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు, పేరెంట్స్ కమిటి చైర్మన్ తదితరులుపాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** మండలంలోని ఆయా గ్రామాలలో పిటిఎం సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమాలలో జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, మాజీ జడ్‌పిటిసి సభ్యులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. **కొత్తపేట:** స్థానిక ప్రభుత్వ బాలోకొన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం , తహశీల్దార్ రాంబాబు, విద్యార్థిని తల్లిదండ్రులు పలు అంశాలపై చర్చలు జరిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్, డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిఎంసి బాలయోగి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలల్లోనూ అలాగే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. **పి.గన్నవరం:** నరేంద్రపురం గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమానికి ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒలు, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని 37 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలలతో పాటు 14 ప్రైవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్,టీచర్స్,సమావేశం పిటిఎం 2.0 నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఎస్ఎ స్పెషల్ ఆఫీసర్, డిఎల్‌డిఒ విజయలక్ష్మి, ఎంఇఒ కె. తాతారావు, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు. **కాట్రేనికోన:** విద్యార్థులు,తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఘనంగా జరిగాయి. కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎంపిపి కొల్లాటి సత్యవతి సత్యం, జడ్‌పిటిసి నేల కిషోర్ కుమార్ హాజరై విద్యార్థులు తల్లిదండ్రులకు పలుసూచనలు తెలియజేశారు.s ార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబా, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** మండలంలోని 17 గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్లకు విశేష స్పందన లభించింది. తాడిపూడి ఎంపిపి పిఎస్ మెయిన్ ప్రాథమిక పాఠశాలలో మండల టిడిపి అధ్యక్షులు కుసంపూడి రామకృష్ణంరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, **రావులపాలెం:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ ఎస్‌వి.సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ మీట్ కు ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల లో హెచ్ ఎం శేషుకుమార్ అధ్యక్షతన ఎస్ ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు సమక్షంలో మెగా పిటిఎమ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ జిల్లా హార్టికల్చర్ అధికా బివి.రమణ తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** స్థానిక డాక్టర్ పాలడుగుల సత్యవతి చంద్రమౌళి జడ్‌పి బాలిక ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరారవు ౹ఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సవరపు సతీష్, పాఠశాల భవన నిర్మాణ దాత డాక్టర్ పాలడుగుల చంద్రమౌళి, తహశీల్దార్ తేజేశ్వరరావు, పుర ప్రముఖులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, తదితరులు,పాల్గొన్నారు. **ఆలమూరు:** చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ నాగిరెడ్డి రాము అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక నాయకులతో ఇన్‌చార్జి డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, స్కూల్ వ్యవస్థాపక అనువంశికులు తిరుణాతి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి తమ్మన భాస్కరరావు, హెచ్ఎం బి.శివరాంకుమార్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** మండలంలో ఉన్న ప్రతి స్కూల్ లోను మెగా పిటిఎం సమావేశం నిర్వహించారు. పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న వడ్డి చెరువు హైస్కూల్ కు ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి హాజరై ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ పేరాబత్తుల వెంకట రమణ, ద్యాకమిటీ చైర్మన్ నాగార్జున,బి.సత్యనారాయణ, హైస్కూల్ హెచ్.ఎం భాస్కర్ లక్ష్మి,ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సఖినేటిపల్లి:** మండల పరిధిలో గల సుమారు 70 ప్రభుత్వం పాఠశాలలతో పాటు 19 ప్రయివేటు పాఠశాలలలో మెగా పేరెంట్స్ టీచర్ మీట్ లో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎంఇఒ కిషోర్ కుమార్ తల్లిదండ్రులకు వివరించారు. మరొక ఎంఇఒ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చెప్పిన మాటను వినాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధికారులు,, స్థానిక ప్రజా ప్రతి నిధులు, వైద్య, సచివాలయం సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

రామచంద్రపురంలోని మోడరన్ లో జరిగిన టీచర్స్ పేరెంట్స్ సమావేశం

ఆలయ కమిటీకి నగదు అందజేస్తున్న కుమార్ బాబు

నూకాంబిక ఆలయ అభివృద్ధికి రూ.5.50 లక్షల విరాళం

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి మండపేటకు చెందిన పారిశ్రామికవేత్త, టిడిపి వంక సాయికుమార్ బాబు భారీ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అంద జేశారు. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా గురువారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న రాజ గోపురాల నిర్మాణ పనుల నిమిత్తం రూ.5.50 లక్షల మొత్తాన్ని విరాళంగా అందజేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో అల్లం రాజు రామకృష్ణమూర్తి, వైట్ల గంగరాజు, గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, గన్ని సూరిబాబు, బొబ్బా ఏసుప్రభాకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శాకాంబరి ఉత్సవాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర గ్రామదేవతలు శ్రీ నూకంబిక అమ్మవారు, శ్రీ ఆదిలక్ష్మి అమ్మవార్ల శాకాంబరి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమ య్యాయి. గ్రామంలోని యాత్రికులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఇఒ శ్రీదేవి ఏర్పాట్లను పర్యవేక్షిం చారు.

హామీల అమలు కోసం వైసిపి పోరాటం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, హామీలు అమలు కోరుతూ ప్రజా పక్షాన వైసిపి పోరాడుతు ందని పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు బుధవారం రాత్రి మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ" అనే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకరరావు, చింతలపాటి శ్రీనురాజు, పెన్మత్స చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

సహకార సొసైటీ అధ్యక్షుడు ఉమేష్‌ను సత్కరిస్తున్న నాయకులు

ఉప్పలగుప్తం సహకార సొసైటీ అధ్యక్షునిగా ఉమేష్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

సహకార సొసైటీ అధ్యక్షునిగా గ్రామానికి చెందిన చిక్కం ఉమేష్ గురువారం సహకార సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా బొంతు లక్ష్మీనారాయణ, కుంచే నాగేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వీరిని సర్పంచ్ నల్లా బాబండి, ఎంపిటిసి సభ్యురాలు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, నాయకులు చీకట్ల అబ్బాయి, ఇసుకపట్ల రఘుబాబు, రవణం మధు, చిక్కం సూర్య మోహన్, చిక్కం కాసు, గాలిదేవర సురేష్,చిక్కం భీముడు, డిసిసిబి మేనేజర్ పిఎఆర్ఎన్.శర్మ, సూపర్ వైజర్ ఎం.నరేష్, సిఇఒ ఆకుల సూర్య ప్రభాకరరావు తదితరులు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఉమేష్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యాభివద్ధికి దాతల సహకారం అభినందనీయమని కొమానపల్లి సర్పంచ్ కాశి ఇందిర పేర్కొన్నారు. కొమానపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామమూర్తి రాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు నరేంద్ర వర్మ, హిమ దంపతులు గురువారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాఠశాలకు ఇన్వెర్టర్, బ్యాటరీని సర్పంచ్ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వర్మ దంపతులు మాట్లాడుతూ విద్యార్దులు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాకారం చేసుకునేందుకు ప్రణాళికాబద్ధంగా, పట్టుదలతో చదివి లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాశి రామకృష్ణ, కుంచన పల్లి నారాయణ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కొమానపల్లి లో పాఠశాలకు ఇన్వర్టర్ అందిస్తున్న దాత

ఎసిబికి చిక్కిన ఆర్ఐ

రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా అరెస్ట్

ప్రజాశక్తి- రాజోలు

రాజోలు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న కె.రాంబాబును ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాజోలు గ్రామానికి చెందిన గుబ్బల కృష్ణతులసి భర్త అగ్నిమాక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్‌గా పని చేస్తూ గుండెపోటుతో మృతి చెందారు. ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ కోసం ఆమె నో ప్రాపర్టీ, నో ఎర్నింగ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఆర్ఐ రాంబాబు నెలరోజులుగా ఆమెను తిప్పుతున్నాడు. సర్టిఫికెట్‌లు ఇవ్వడానికి రూ.20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఆమె ఎసిబి అధికారులను ఆశ్రయించింది. గురువారం బాధితురాలు నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి డిఎస్‌పి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో సిఐలు భాస్కరరావు, సతీష్, వాసుకృష్ణ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కొన్నిరోజుల క్రితమే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.15 వేలు లంచం తీసుకున్నాడని, మళ్లీ నో ప్రాపర్టీ, నో ఎర్నింగ్ సర్టిఫికెట్‌లకు రూ.20 వేలు డిమా ండ్ చేయడంతో విసిగి ఎసిబిని ఆశ్రయి ంచానని బాధితురాలు కృష్ణ తులసి తెలి పింది. ఆర్ఐ రాం బాబు నాలుగు నెలల క్రితమే రామ చంద్రపురం నుంచి రాజోలుకు బదిలీపై వచ్చారు. విధుల్లో చేరిన నాటి నుంచే లంచావతరం ఎత్తినట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని ఎసిబి డిఎస్‌పి తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

ఎసిబి అధికారులు అరెస్ట్ చేసిన ఆర్ఐ

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట

ఇటీవల వివిధ ఆసుపత్రుల నందు వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 17 మందికి రూ.25,59,909మంజూరయ్యింది. ఈ చెక్కులను బుధవారం మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ ర్యాంకర్లకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి - ఆలమూరు

కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం పారిశ్రామికవేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు ఎంసెట్ ఉత్తమ ర్యాంకర్లకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఉత్తమ విద్యను అభ్యసించాలన్నారు. కళాశాల నూతన భవన నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎంసెట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులో నిలిచిన ముగ్గురు విద్యార్థులను అభినందించి ఒక్కొక్కరికీ రూ.5వేలు చొప్పున మొత్తం రూ. 15 వేలు ఆయన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుణ్ణం వీర్రాజు, గారపాటి త్రిమూర్తులు, టిడిపి మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు, జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్ పిడి నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE XTH ADDITIONAL DISTRICT JUDGE CUM (MACT) AT ANAKAPALLE
M.V.O.P.608/2024
Between :
Mummana Suribabu **...Petitioner**
And
Penke Siva Prasad and others
...Respondents
NOTICE
To
Respondent-1
Penke Siva Prasad
S/o Polaraju, aged 32 years, R/o H.No.6-69, Bhavanarayana puram village, Sarpavaram Mandalam, Kakinada District.
(The Driver of the Lorry Bearing No. AP 31 TU 2989 and Owner of Said Lorry as Per C-Book)
Please Take notice that the above case posted to for your appearance on **Dt. 22-07-2025 at about 10:30 am** before the Honourable court in person or through your advocate failing which the matter will be decided exparte.
Betina Srinivas
Advocate, Sabbavaram

CHANGE OF MY NAME
My Old Name is KUCHERLAPATI DEVI. My changed name is KUCHERLAPATI NAGAMANI, W/o. Kucherlapati Hemanth Kumar Varma. Since today onwards, my changed and new name is **KUCHERLAPATI NAGAMANI,** W/o. Kucherlapati Hemanth Kumar Varma.
KUCHERLAPATI NAGAMANI
D.No. 3-141, Venkatagiri Konda
Bommuru, Rajamahendravaram Rural
Cell: 79815 64799

దస్తావేజులు పడిపోయినవి
పెద్దాపురం మండలం, చినబ్రహ్మదేవం గ్రామానికి చెందిన ఆచంట సూర్యకుమారి, W/o. సూర్యనారాయణ తెలియజేయునది ఏమనగా,
నాకు చినబ్రహ్మదేవం గ్రామంలో సర్వే నెంబరు 259/1, 260/1 లో ఎ. 1.20 సెంట్లు భూమి కలదు. ఈ భూమికి సంబంధించిన 297/1995 నెంబరు గల దస్తావేజులు తీసుకుని జిరాక్స్ నిమిత్తం పెద్దాపురం మెయిన్‌రోడ్‌లో వెడుతుండగా పడిపోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఆచంట సూర్యకుమారి
W/o. సూర్యనారాయణ
చినబ్రహ్మదేవం, పెద్దాపురం మండలం
సెల్: 6302360700

పాస్‌పోర్ట్ పడిపోయినది
కుచ్చర్లపాటి అరుంధతి, భర్త: సుబ్బ తాతంరాజు, కొత్తలంక పంచాయతీ కార్యాలయం దగ్గర ముమ్మిడివరం వాసిని. ది 09-06-2025న నేను నా పాస్‌పోర్ట్ నెం. ఆర్ **9326902** గల పాస్‌పోర్ట్‌ను జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ముమ్మిడివరం హై స్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పడిపోయినది. వెంటనే పాస్‌పోర్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.
కుచ్చర్లపాటి అరుంధతి
C/o. కుచ్చర్లపాటి శ్రీనివాసరాజు
కొత్తలంక పంచాయతీ దగ్గర, ముమ్మిడివరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.95505 18718